(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
# ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY
తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 105 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 20-01 - 2026 పేజీలు : 6 Digital Edition








- కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ అమ్మవార్ల దర్శనం
- మనవడితో కలసి నిలువెత్తు బంగారం సమర్పణ
- 28 నుంచి మేడారం కుంభమేళ
- నేరస్తులను గుర్తించేలా ఫేస్ రికగ్నేషన్
- పిల్లలకు జీఐ ట్యాగింగ్ ఏర్పాట్లు
- భక్తుల భద్రతకు ఏఐ వినియోగం

2లో

# చిరస్థాయిగా మేడారం!
## చరిత్రలో నిలిచిపోయేలా ఆధునికీకరించాం

# హరీశ్‌రావుకు సిట్ నోటీస్
## ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశం

**ఫోన్ ట్యాపింగ్**
**కేసులో కీలక మలుపు**
**నేడు విచారణకు హాజరు కావాలన్న అధికారులు**

ప్రత్యేక ప్రతినిధి:
రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతోన్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. అసెంబ్లీలో బీఆర్‌ఎస్‌డిప్యూటీ లీడర్ హరీశ్?రావుకు సిట్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు.



2లో



# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం చేస్తున్నారన్న కేటీఆర్ క్లస్టర్ కోసం పదేళ్లుగా పోరాడుతున్నామని వెల్లడితెలంగాణ వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల గుండెకాయ లాంటిదన్న కేటీఆర్ సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

# సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

**ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి**
**రాష్టంలో 81 గ్రామాల్లో రూ.1,380 కోట్ల వ్యయంతో..**
**ప్రజలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు**
**ప్రతి ఇంటికి సంవత్సరానికి రూ. 14వేలు ఆదాయం**
**రావినూతల గ్రామంలో సోలార్ మోడల్ విలేజ్ ప్రారంభం**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

బోనకల్:ప్రతి ఇల్లు, వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2లో





**వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్:ప్రత్యేక ప్రదర్శన**

సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి
దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం
కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్
కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ
ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. 2లో



# నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది: హరీశ్ రావు

కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై మౌనం వహిస్తున్నారని విమర్శ
జర్నలిస్టులు, నేతలపై మాత్రం సిట్ లు వేస్తున్నారని మండిపాటు
కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు మౌనం పాటించడాన్ని మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ నేత హరీశ్?రావు తీవ్రంగా తప్పుబట్టారు. చట్టం అందరికీ సమానమని చెబుతూ నీతులు చెప్పే డీజీపీ శివధర్?రెడ్డి ఖాకీ బుక్ ఇప్పుడు ఎక్కడికెళ్లిందని ఎద్దేవా చేశారు. 2లో



# రేణు దేశాయ్ ఉగ్రరూపం..

హైద?రాబాద్ : నటి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ మూగజీవాల కోసం ఒక నడుపుతున్న విషయం తెల్సిందే. వాటిని ఎవరైనా వేధించినా.. హింసించినా రేణు అస్సలు క్షమించదు. ఆ మూగజీవాల కోసమే ఆమె ఎంతో డబ్బును ఖర్చుపెడుతుంది. 2లో

## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్?కు కేటీఆర్ లేఖ

**సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం చేస్తున్నారన్న కేటీఆర్**

**క్లస్టర్ కోసం పదేళ్లుగా పోరాడుతున్నామని వెల్లడి**

**తెలంగాణ వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల గుండెకాయ లాంటిదన్న కేటీఆర్**

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర టెక్స్?టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్?కు లేఖ రాశారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, తెలంగాణపై ఉద్దేశపూర్వక వివక్షేనని లేఖలో ఆయన ఆరోపించారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ కావాలన్న డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, దీనిపై పదేళ్లుగా నిరంతరం పోరాడుతున్నామని గుర్తు చేశారు. కేంద్ర బృందాలే అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించినా ఫైళ్లను పక్కన పెట్టడమేంటని ప్రశ్నించారు.సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటిదని, ఈ ప్రాంతం 30 వేలకు పైగా పవర్ లూమ్స్?తో వేలాది కుటుంబాల జీవనాధారమని కేటీఆర్ తెలిపారు. తక్కువ సామర్థ్యం ఉన్న ప్రాంతాలకు క్లస్టర్లు ఇచ్చి, సిరిసిల్లను విస్మరించడం ప్రాంతీయ వివక్షకు నిదర్శనమన్నారు. గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వం అవసరమైన భూమి, విద్యుత్, నీరు, అనుమతులు అన్నీ సిద్ధం చేసిందని గుర్తుచేశారు. 'మేక్ ఇన్ ఇండియా' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్రం, నిజంగా సామర్థ్యం ఉన్న సిరిసిల్లకు మద్దతు ఇవ్వకపోవడం ద్వంద్వ నీతేనన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్?లోనైనా సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్?ను ప్రకటించి పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది: హరీశ్ రావు

**ఖాకీ బుక్?ను కాకి ఎత్తుకుపోయిందా? అన్న హరీశ్ రావు**

**కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై మౌనం వహిస్తున్నారని విమర్శ**

జర్నలిస్టులు, నేతలపై మాత్రం సిట్ లు వేస్తున్నారని మండిపాటు

కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు మౌనం పాటించడాన్ని మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ నేత హరీశ్?రావు తీవ్రంగా తప్పుబట్టారు. చట్టం అందరికీ సమానమని చెబుతూ నీతులు చెప్పే డీజీపీ శివధర్?రెడ్డి ఖాకీ బుక్ ఇప్పుడు ఎక్కడికెళ్లిందని ఎద్దేవా చేశారు. "ఖాకీ బుక్?ను కాకి ఎత్తుకుపోయిందా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అలంపూర్?లో సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ఏఐసీసీ నేత, ఎమ్మెల్యే సంపత్?కుమార్ కాంట్రాక్టర్లను రూ.8 కోట్లు ఇవ్వాలని బెదిరించాడని ఆరోపించారు. ఈ వ్యవహారంలో స్వయంగా బాధిత కాంట్రాక్టరే ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ కేసులో సిట్ ఎందుకు వేయలేదని నిలదీశారు. జర్నలిస్టులు, బీఆరచవతీతీచస్ నేతలపై మాత్రం సిట్?లు, కమిషన్లు వేస్తారని, కాంగ్రెస్ నేతల విషయంలో ఎందుకు నిబంధనలు మారతాయని హరీశ్?రావు మండిపడ్డారు.

జర్నలిస్టుల కేసులో సిట్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని చెబుతున్నారని, అదే నిజమైతే ఆయన ముఖ్యమంత్రిగా పూర్తిగా విఫలమైనట్టే అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర పరిపాలన బాధ్యత వహించే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్?రావు హెచ్చరించారు.

## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన... కీరవాణిని అభినందించిన బండి సంజయ్



**వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్? ప్రత్యేక ప్రదర్శన**

**సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి**

**దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం**

**కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ**

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్? కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు.

ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్?ను సీఎం రేవంత్?రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటు తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్?రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు.

అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్?లో సీఎం రేవంత్?రెడ్డి హైదరాబాద్?కు తిరుగు పయనమయ్యారు. సీఎం రేవంత్?రెడ్డి రెండ్రోజుల పర్యటన ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్?కుమార్?, ఉత్తమ్?కుమార్?రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్?, వాకిటి శ్రీహరి, జి. వివేక్?, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్?రెడ్డి, పి. సుదర్శన్?రెడ్డి, విప్? డాక్టర్? రామచందర్?నాయక్?, రాష్ట్ర ఫైనాన్స్? కమిషన్? ఛైర్మెన్? సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్? ఎంపీ పోరిక బలరాంనాయక్?, ఎమ్మెల్సీలు బస్వరాజ్? సారయ్య, శ్రీపాల్?రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్?రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్?రెడ్డి, మురళీనాయక్?, తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, వరంగల్? మేయర్? గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని పూల అలంకరణలు

సీఎం రేవంత్?రెడ్డి సోమవారం ఉదయం 6.30 గంటలకే గద్దెల వద్దకు చేరుకోవడంతో అధికారులు ఎంత హడావుడి చేసినా ప్రాకారం రాతి స్తంభాలకు పూల అలంకరణను సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఒకవైపు సీఎం, మంత్రులు వస్తుండగానే వెనుక వైపు రాతి స్తంభాలకు పూల దండలు కడుతున్న పరిస్థితి కనిపించింది.

## రేణు దేశాయ్ ఉగ్రరూపం..

హైద?రాబాద్ : నటి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ మూగజీవాల కోసం ఒక చీ+ూ నడుపుతున్న విషయం తెల్సిందే. వాటిని ఎవరైనా వేధించినా.. హింసించినా రేణు అస్సలు క్షమించదు. ఆ మూగజీవాల కోసమే ఆమె ఎంతో డబ్బును ఖర్చుపెడుతుంది. ఇక గత కొన్ని నెలలుగా కుక్కల వలన చిన్నారులు మృత్యువాత పడుతున్న విషయం తెల్సిందే. ఇక దీనిపై సుప్రీంకోర్టు కుక్కలను ప్రత్యేకమైన కేంద్రాలకు తరలించాలని తెలిపింది.

ఇక సుప్రీంకోర్టు తీర్పుపై రేణు దేశాయ్ అసహనం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు జడ్జి కుక్కలపై పగతోనే అలాంటి తీర్పు ఇచ్చినట్లు తెలిపింది. ఇలా మాట్లాడినందుకు తనను జైల్లో పెట్టినా పర్లేదు అని, తాను ఏం చేయాలో అదే చేస్తానని చెప్పుకొచ్చింది. 'కుక్క కరిచింది అని చిన్నారి చనిపోతే.. ఆ కుక్కను కొట్టి కొట్టి చంపుతున్నారు. మరి ఒక చిన్నారిని రేప్ చేసి చంపేస్తుంటే అతనిని ఎందుకు చంపడం లేదు. అప్పుడు ఏమైంది మీ మగతనం.. ? ఆ రేప్ చేసిన చిన్నబిడ్డ ప్రాణం.. ప్రాణం కాదా.. ? .. విలేజ్ లో ఎక్కడా తప్పు జరగడం లేదా. మందు తాగి ఒకడు.. భార్యను, పిల్లలను కొడుతున్నాడు. అప్పుడు ఏమైంది మీ మగతనం.. ? న్యాయం ఎందుకు కొన్ని విషయాలలోనే జరుగుతుంది. అదే నేను అడుగుతున్నాను.

నేను కుక్కలు, మేకలు గురించి మాట్లాడడం లేదు.. మనుషుల గురించే మాట్లాడుతున్నాను. రోజు చాలామంది చిన్నారులు ఆకలితో చనిపోతున్నారు.. వారిది ప్రాణం కాదా.. ? హెల్మెట్ లేకుండా ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు వారివి ప్రాణాలు కాదా.. కేవలం కుక్క చంపిన చిన్నారిదే ప్రాణమా.. ? విలేజ్ లో మందు తాగి గొడవలు చేస్తారు.. ఆ మందు షాపులను మూసేసే దమ్ము మీకు ఉందా.. ? కానీ, ఒక కుక్కను చంపడానికి దమ్ము ఉంది. మీకు అంత ప్రేమ ఉంటే ఆ కుక్కలను ఇంటికి తీసుకెళ్లండి అని అంటున్నారు.. గుడుల ముందు పేదవాళ్లకు డబ్బులు వేస్తారు. మరి అంత ప్రేమ ప్రేమ ఉంటే ఎందుకు వారిని ఇంటికి తీసుకెళ్లడం లేదు. వారికి ఫుడ్ ఎందుకు పెట్టడం లేదు.

మనుషుల ప్రాణాల గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాణం ఎవరిదైనా ప్రాణమే. కుక్క మీద కోపం పెట్టుకొని వాటిని మాత్రమే చంపుతున్నారు. ఐదు కుక్కలు కరిస్తే అన్ని కుక్కలను చంపేస్తారు. అలాగే కొందరు మగాళ్లు రేప్ చేస్తే, హత్యలు చేస్తే అందరూ మగాళ్లు రేపిస్టులు, మర్డరర్లు అవుతారా? వ్యక్తిగత నేరాలకు వ్యక్తులే బాధ్యత వహించాలి, ఒక వర్గాన్ని మొత్తం నిందించడం సరైంది కాదు.. అంటూ రేణు చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

బోనకల్:ప్రతి ఇల్లు, వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోనే రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలిన విద్యుత్తును రాష్ట్ర విద్యుత్ శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటుచేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ప్రత్యేకమైనది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగా చేపట్టామని తెలిపారు.రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో 1,380 కోట్లు సోలార్ విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. బోనకల్లు మండలంలో 22 గ్రామాలకు గాను రూ. 306 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన రావినూతల గ్రామంలో రూ.24 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఒక కుటుంబ 14 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్తును ఇంటి అవసరాల కోసం వాడుకునేది వాడుకోగా సంవత్సరం మొత్తంగా కనీసం గా 1086 సోలార్ విద్యుత్ యూనిట్ లను యూనిట్ కు 2.57 రూపాయల చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే సంవత్సరంలో ఒక కుటుంబానికి కనీసంగా నాలుగు నుంచి ఐదు వేలు మిగులుతుందని వివరించారు. సీఎం అనుముల రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచించి అమలులోకి తెచ్చిన పథకం ఇది అని తెలిపారు. మహిళలు ఇళ్లల్లో ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ ను పొదుపుగా వాడుకొని ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది అన్నారు. కరెంటు బిల్లు కట్టాల్సిన పని ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారా మిగిలే డబ్బును పిల్లల చదువులు, కుటుంబ వైద్య అవసరాల కోసం వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళలు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు మనం విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించాం కానీ ఇకనుంచి విద్యుత్ సంస్థలే ప్రజలకు డబ్బులు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం వివరించారు.

రైతులు వ్యవసాయ పంప్ సెట్ ల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో ఈ సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని వివరించారు. సోలార్ విద్యుత్ సంవత్సరం మొత్తం ఉత్పత్తి అవుతుందన్నారు. వ్యవసాయ పనులు సంవత్సరంలో ఏడు నెలలు మాత్రమే ఉంటాయి, కాలువలు ద్వారా నీటి సౌకర్యం అందుతుంది అన్నారు. ఈ సమయాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్ ను విద్యుత్ సంస్థలకు విక్రయించి రైతులు ఆదాయం సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పంటల ఉత్పత్తి తో పాటు సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా డబ్బులు సంపాదించాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలని డిప్యూటీ సీఎం తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం రైతులు పొలంలో ఒక సోలార్ షెడ్డు వేసుకుంటే విద్యుత్ ఉత్పత్తి తో పాటు ఆ షెడ్డు లో విశ్రాంతి తీసుకోవచ్చు, గేదెలను కట్టేయవచ్చు, పనిముట్లు దాచుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది అన్నారు. వాతావరణం కలుషితం అయితే రకరకాల అనారోగ్యాలు ఏర్పడుతున్నాయన్నారు.

వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు వరి పంట కోత అయ్యాక మిగిలిన వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని, ఈ తరహా చర్యలు రైతులు చేపట్టవద్దని డిప్యూటీ సీఎం కోరారు. బహిరంగ సభకు ముందు రావినూతల గ్రామంలో ఓ ఇంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్తు ప్లాంటు పనితీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ, రెడ్కో అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో ఎండి అనిల్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, మధిర విద్యుత్ బండి శ్రీనివాసరావు, బోనకల్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ వైవి ఆనందరావు, ఏఈ తోకల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావుకు సిట్ నోటీసులు


ప్రత్యేక ప్రతినిధి:

ఫోన్ట్యాపింగ్? కేసులో మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్? ఏసీపీ కార్యాలయానికి హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీంతో ఫోన్?ట్యాపింగ్? కేసులో ఇప్పటి వరకు ఎస్?ఐబీ మాజీ చీఫ్? ప్రభాకర్?రావుతో పాటు మరికొందరు అధికారులు, బీఆర్?ఎస్?కు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలను విచారించిన సిట్? అధికారులు తాజా నోటీసుతో తమ అస్త్రాలను బీఆర్?ఎస్? అగ్రనేతలపై ఎక్కుపెట్టినట్టయ్యింది. గతంలో ఈ కేసుకు సంబంధించి ఐ ఛానెల్? సీఈఓ శ్రవణ్?రావును విచారించిన సమయంలో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకొని హరీశ్?రావును విచారించడానికి సిట్? అధికారులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం సిట్?కు నాయకత్వ వహిస్తున్న నగర పోలీస్? కమిషనర్? వి.సి సజ్జనార్? నేతృత్వంలోని అధికారుల బృందం హరీశ్?రావును నేరుగా విచారించనున్నట్టు తెలిసింది. కాగా పంజాగుట్ట పోలీస్?లో నమోదైన ఫోన్?ట్యాపింగ్? కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవలనే హరీశ్?రావుకు ఊరటనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్?ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అయితే సిట్? దర్యాప్తు జరుపుతున్న ఫోన్?ట్యాపింగ్? విషయంలో మాత్రం అధికారులు హరీశ్?రావు పాత్రకు సంబంధించి విచారణలో ఆచి తూచి అడుగులు వేస్తున్నట్టు సమాచారం. ఎస్?ఐబీ మాజీ చీఫ్? ప్రభాకర్?రావుతో పాటు మరికొందరు అధికారులను విచారించిన సమయంలో ఫోన్?ట్యాపింగ్?కు ప్రేరణనిచ్చిన అప్పటి బీఆర్?ఎస్? అగ్రనాయకులు ఎవరు అనే విషయమై దర్యాప్తు అధికారులు ఆరా కూడా తీశారు.

ప్రస్తుతం హరీశ్?రావును విచారణకు పిలిచిన అధికారులు.. అవసరమైతే శ్రవణ్?రావు, ప్రభాకర్?రావులను కూడా పిలిచి హరీశ్?రావుతో కలిపి విచారించే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు సుప్రీంకోర్టు సైతం ప్రభాకర్?రావుకు ముందస్తు బెయిల్? ఇచ్చినంత మాత్రానా అవసరమైతే పిలిచి, ఆయనను విచారించవచ్చు అని సిట్?కు సూచించిన విషయం కూడా తెలిసిందే. సిట్? ఇచ్చిన తాజా నోటీసు బీఆర్?ఎస్? వర్గాల్లో కలకలం రేపింది. కాగా నోటీసు ఇచ్చినంత మాత్రానా వెంటనే హరీశ్?రావు విచారణకు వెళ్తారా? లేక తనకు ఏదైనా అధికారిక కార్యక్రమం ఉందని తెలిపి విచారణను వాయిదా వేయాలని కోరతారా? లేక సిట్? ఇచ్చిన నోటీసును న్యాయస్థానంలో సవాలు చేస్తారా? అనే అనుమానాలు కూడా మరోవైపు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి మంగళవారం ఉదయం హరీశ్?రావు తీసుకునే నిర్ణయాన్ని బట్టి సిట్? అధికారుల తదుపరి చర్యలుంటాయని తెలిసింది.

## కల్లూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ చీరల పంపిణీ ..



కల్లూరు జనవరి 19 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి

ఈరోజు కల్లూరు మున్సిపల్ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బతుకమ్మ చీరలను ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని ఆడపడుచులకు చీర సారె లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని డ్వాక్రా మహిళలకు, మెప్మా వారి ఆధ్వర్యంలో చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమ యి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. తరువాత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి మహిళా సంఘాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాల గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి, రాబోయే కాలంలో మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, మహిళలకు పెద్దపీట చేసిందని ఈ సందర్భంగా మహిళలకు వివరించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో సాంబశివుడు, ఆర్డీవో, మున్సిపల్ అధికారులు, ఏఎంసీ చైర్మన్ బాగా నెరజాదేవి, జిల్లాఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న టీజీసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు

### పి.పి.ఎల్ రాష్ట్రఉపాధ్యక్షులు పప్పుల రమణ.



తిరుమలాయపాలెం జనవరి 19 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలతో పాటు 6,7,8,9 తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కి దరఖాస్తు రేపటితో(21) ముగియనుందని, టిజిసెట్ చీఫ్ కన్వీనర్, సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి కృష్ణఆదిత్య ప్రకటించారని, ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ (పి.పి.ఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకులల్లోని వసతి, సదుపాయాలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించుటయే కాక విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆసక్తివున్న రంగంలో శిక్షణ ఇప్పించి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, నేడు గురుకులాల్లోని విద్యార్థులే రాష్ట్ర,దేశ క్రీడల్లో అత్యుత్తమంగా రాణిస్తున్నారని అంతేకాక కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో అత్యధిక సీట్లు సాధించడమే కాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన అజీమ్ ప్రేమజీ, ఢిల్లీ, అశోక మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 న అన్ని జిల్లాల్లో జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్ ఫోటో, ఆధార్ నెంబర్ లతో ఆన్లైన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలువేయాలని కోరారు.

## ఐద్వా మహాసభల జయప్రదం కోరుతూ జెండా ఆవిష్కరణ.



తల్లాడ జనవరి 19 ప్రజావేదిక న్యూస్

తల్లాడ మండలం గోపాలపేట లో మహిళా సంఘం శాఖ ఆధ్వర్యంలో ఐద్వాజాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ సీనియర్ మహిళా సంఘ నాయకురాలు దొడ్డపిండి నారాయణమ్మ జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఐద్వా గోపాలపేట శాఖ కార్యదర్శి పారసాని లత గారి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా నాయకురాలు సేలం పరిశీలమ్మ మాట్లాడుతూ మహిళా సమస్యలను పరిష్కరించడం కోసం మహిళా సంఘం ఏర్పడిన నాటినుండి అనేక మహిళా సంఘం పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నదని ఈ సందర్భంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలని అన్నారు ఈ నెల 25వ తారీకున హైదరాబాదులో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభల్లో మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలస్యం విజయ లక్ష్మి గార్లపాటి యశోద మన్నెం కళావతి సోద తులసమ్మ వేద విజయమ్మ ఎల్లంకి లక్ష్మి తాళ్ల సులోచన దాచేపల్లి తిరుపతమ్మ గోగుల జానకమ్మ గుమ్మ పుల్లమ్మ మాచారపు సునీత కొమ్మూరి లీలావతి పేరసాని లాలమ్మ కూచిపూడి చందన కూచిపూడి కవిత గోసు రేణుక ఎస్నపల్లి లిల్లీ సోదా కళ్యాణి ఇస్నేపల్లి తిరుమల పెసర మల్లీ విజయ గోసు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట నూతన తహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు

అశ్వరావుపేట జనవరి 19 ప్రజా వేదిక ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల నూతన తహసిల్దార్?గా బాధ్యతలు స్వీకరించిన రామ్ నరేష్ యాదవ్ ను సోమవారం యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు తహసిల్దార్?ను శాలువాతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. సమర్థుడైన అధికారిగా పేరున్న రామ్ నరేష్ యాదవ్ దమ్మపేట మండలానికి రావడం సంతోషకరమని, వారి హయాంలో భూ సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి మరియు పరిపాలన పరంగా అధికారులకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.తమను కలిసిన నాయకులకు తహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ, నిబంధనల ప్రకారం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు



జోనుబోయిన శ్రీను, మాజీ జడ్పీటీసీ దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు యారగోర్ల రాధాకృష్ణ, రాసురి వేణు,నూనె శ్రీనివాసయాదవ్, సాయిల నర్సి,లాయర్ భవాని కృష్ణ యాదవ్,తాళ్ళ శంకర్ యాదవ్, పాకనాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన మల్లికను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ...





తిరుమలాయపాలెం, జనవరి 19( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి

మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన 9వ వార్డుకు చెందిన రామనబోయిన మల్లిక, కూలీ పనికి వెళ్లిన క్రమంలో పాముకాటుకు గురైంది.కాటువేసింది పెంజర కావడంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా అత్యవసర చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.వారం రోజుల అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటి దగ్గరే ప్రధమ చికిత్స పొందుతూ..వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, బిఆరచవతీతీచస్ పార్టీ గ్రామ నాయకులతో విషయం తెలుసుకున్న బిఆరచవతీతీచస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి భర్త రాము,కొడుకు యశ్వంత్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించినారు. పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఏ కష్టం వచ్చినా పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, బిఆరచవతీతీచస్ 7వ వార్డు సభ్యులు గుజ్జ రామకృష్ణ,గ్రామ సీనియర్ నాయకులు అంగిరేకుల రమణరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, మండల నాయకులు వీరస్వామి, బిఆరచవతీతీచస్ గ్రామ నాయకులు రామనబోయిన బుచ్చాలు, పులిపలుపుల రమేష్,చింతల వీరయ,సోమయ్య, లింగయ్య, సుదీర్,సతీష్,గోపి, వెంకటేష్, లింగయ్య, లింగరాజు,మధు, డ్యానీ,మహేష్, వినయ్ కుమార్,వివేక్,కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లమందల శ్రీనివాసరావు కి నివాళులర్పించిన వైరా మాజీ వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరరెడ్డి

తల్లాడ జనవరి 19 ప్రజావేదిక న్యూస్:

తల్లాడ మండలం,గొల్లగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో కరెంటు షాక్ తో మృతి చెందిన గొల్ల మందల శ్రీనివాసరావు (సుబ్బు) దశదిన కార్యక్రమానికి హాజరై గొల్లమందల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.దుండేటి వీరరెడ్డి, మాట్లాడుతూ సుబ్బు కుటుంబానికి నేను అండగా ఉంటానని నా కుమారులు కూడా అండగా ఉంటారని అమెరికా నుండి హైదరాబాదు నుండి నాతో ఫోన్లో మాట్లాడటం జరిగింది. మంచికి మారుపేరు ఎప్పుడు ముఖం మీద చిరునవ్వు మా అందరి మనసులో నిలిచి మా అందరి హృదయములో సుస్థిర స్థానం సంపాదించుకొని అనంత లోకాలకు వెళ్లిన మా సుబ్బు కు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ మనసారా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు



దుండేటి వీరరెడ్డి మల్లారెడ్డి, సత్తిరెడ్డి వార్డ్ నెంబర్లు ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు,తేల్లపుట్ట వెంకటి,మేరుగు రాజేశ్వరి నాయకులు గ్రామ పెద్దలు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి థాంగ్ టా పోటీలకు బయ్యారం విద్యార్థుల ఎంపిక.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 19.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ థాంగ్ టా పోటీలకు బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.ఆదిత్య ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి సోమవారం తెలిపారు.నవంబర్ 9న జరిగిన జిల్లా స్థాయిలో పోటిల్లో గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 19,20,21,తేదీలలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెల్లికుదురులో నిర్వహించే థాంగ్ టా పోటీలలో మహబూబాబాద్ జిల్లా తరఫున ఆదిత్య పాల్గొంటారని ఎంఈఓ దేవేంద్ర చారి,పాఠశాల పీడి సునీత తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్యను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



# బయ్యారం మండలంలో

# మళ్లీ గుడుంబా గుప్పు..



-రహస్య ప్రాంతాల్లో తయారీ కేంద్రాలు.
-గత ప్రభుత్వంలో సత్ఫలితాలు ఇచ్చిన పునరావాస పథకం.
-పల్లెల్లో మళ్లీ చెలరేగుతున్న తయారీ దారులు.
-ఎక్సైజ్? శాఖ చర్యలు శూన్యం.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 19.
బయ్యారం మండల వ్యాప్తంగా ఎక్సైజ్? శాఖ పర్యవేక్షణ లోపం వల్ల గుడుంబా తయారీ మళ్ళీ ఒక కుటీర పరిశ్రమగా తయారు అయ్యింది.గుట్టలు,అటవీ ప్రాంతాలు,వ్యవసాయ బావులు,ఇతర రహస్య ప్రాంతాల్లో గుట్టుగా గుడుంబా తయారు చేసి విక్రయింస్తున్నారు.అత్యంత ప్రమాదకరమైన ఈ మత్తు పానీయాన్ని తాత్కాలిక మత్తు కోసం తాగిన అనేక మంది మృత్యువాత పడుతున్నారు. వందల సంఖ్యలో అనారోగ్యంపాలై బతికున్న శవాలుగా మారిపోతున్నారు.ఈ పరిస్థితిని అర్థం చేసుకున్న గత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్? ఈ సమస్యను సామాజిక కోణంలో అలోచించి జీవనోపాధి కోసమే కొందరు గుడుంబా తయారు చేస్తున్నారని గ్రహించి వీరికి పునరావాసం కల్పించాలనే లక్ష్యంతో 2017 మార్చిలో 216 జీవో తెచ్చారు. ఒక్కొక్కరిపై పదుల సంఖ్యలో కేసులు నమోదు చేసినా,జైళ్లకు పంపించినా తిరిగి అదే వృత్తిగా గుడుంబా తయారీ చేయడాన్ని గుర్తించి,వారిలో ఎలాగైనా మార్పు తేవాలని భావించారు. అందుకోసం పునరావాస పథకాన్ని అమలు చేసి,ప్రత్యామ్నాయ ఉపాధికి బాటలు వేశారు.పునరవాసం క్రింద ఒక్కో కుటుంబానికి బీఆర్?ఎస్? ప్రభుత్వం 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించింది.దీంతో వారు ప్రత్యామ్నాయ ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తూ వచ్చారు.గత ప్రభుత్వంలో పునరావాస పథకం తీసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న గుడుంబా తయారీదారులు మళ్లీ దారి తప్పుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో కేసులు పెట్టి జైల్లో పెట్టడం, తహశీల్దార్ వద్ద బైండోవర్లు చేయడం,రెండు,మూడు సార్లు దొరికితే పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో ఎక్సైజ్? శాఖ కొంత వరకు గుడుంబా తయారీని అరికట్టగలిగింది.ప్రభుత్వం మారడంతో తయారీదారులు మళ్లీ విజృంభిస్తున్నారు.దసరా పండుగ దగ్గర నుండి మరీ రెచ్చి పోతున్నారు. ఎక్కడపడితే అక్కడ గుడుంబాను తయారు చేస్తున్నారు.ఇప్పుడున్న పరిస్థితి గమనిస్తే 2022 ముందు పరిస్థితులు పునరావృతమవుతున్నాయనే అనుమానాలు వస్తున్నాయి.మండలంలోని జగ్న తండా,జాఫర్ బాద్,సిన్యతండా,బండ్ల కుంట,తీత్రి తండా,నారాయణ పురం,బోటి తండా,చుంచు బంధం తండా,కోయగూడెం,కిష్టాపురం తండా, జగ్గుతండా ఇంకా మరికొన్ని గ్రామాల్లో రహస్యంగా గుడుంబా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో మాదిరిగానే గుడుంబా గుప్పు మంటోంది.మండలంలో ఎక్సైజ్? అధికారులు నిత్యం నిఘా పెట్టి దాడులు చేస్తున్నా గుడుంబా తయారీ మాత్రం ఆగడం లేదు..

ముడి సరుకు ఎక్కడిది...?

గుడుంబా తయారీకి ప్రాణాలకు హాని చేసే మత్తు పదార్థాలను వాడుతున్నారు.బెల్లం,పటిక,జీడి గింజలు,నాగస్వరం బిల్లలు వంటివే కాకుండా పైరుకు ఎరువుగా వాడే యూరియాను వాడుతున్నట్లు తెలుస్తున్నది.గతంలో విక్రయదారుల నుంచి 5 కిలోల కంటే ఎక్కువ బెల్లం కొనుగోలు చేసినా వారి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉండేది. వాటిని ప్రతి నెల ఎక్సైజ్? పోలీసులకు ఇవ్వాల్సి ఉండేది.కానీ,ఇప్పుడు ఆ ఆంక్షలు లేకుండా పోయాయి. ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా బెల్లం విక్రయిస్తున్నారు.పెద్ద మొత్తంలో బెల్లం ఆటోల్లో,కారుల్లో తెచ్చుకుంటున్నట్లు తెలుస్తున్నది. గుడుంబా స్థావరాలపై అధికారులు నిరంతరం నిఘా పెట్టినప్పటికీ అనేక రహస్య ప్రదేశాల్లో గుడుంబా తయారవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.గత ప్రభుత్వ మాదిరిగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని,లేదంటే ఎందరో అమాయకులు గుడుంబా రక్కసికి బలికాక తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి.

## ఉన్నం అచ్చమ్మ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,



**నేలకొండపల్లి జనవరి 19 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో వున్నం బ్రహ్మయ్య, మాతృమూర్తి ఉన్నం అచ్చుమ్మ దశదిన కర్మ కార్యక్రమం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మయ్య ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటురూరల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కోనాయి గూడెం సర్పంచ్ కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, నల్లాని మల్లికార్జున్ రావు, చెర్వు మాదారం సర్పంచ్ అమరగానీ ఎల్లయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, టిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరియమ్మ నివాళులు అర్పించిన పోటీ 21 బ్యాచ్ విద్యార్థులు



**చింతకాని జనవరి 19 ప్రజా వేదిక న్యూస్**

చింతకాని మండలం పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి మరియమ్మ, 09 జనవరి2026 తేదీన అనారోగ్యంతో మరణించారు సోమవారం వారి వారి దశదిన కర్మ కార్యక్రమంలో వారితోపాటు 2001 పదవ తరగతి బ్యాచ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 2001 పదవ తరగతి బ్యాచ్ తరపున వారి వంతు సహాయముగా 14 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తిరుమలపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, చేతుల మీదుగా వారి ఇద్దరు పిల్లల చదువు నిమిత్తం కోసం 14 వేల రూపాయలు నగదు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కళావతి, శ్రీదేవి, సాధన, వెంకటరమణ, అర్జున్, గోధప్రసాద్, వినయ్, సత్యానందం, పాల్గొన్నారు.

# తల్లాడ మాజీ ఎంపీపీ సోమవారం పలు కుటుంబాలను పరామర్శ ...

**-కార్యక్రమంలో పాల్గొన్న అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ...**

**తల్లాడ జనవరి 19, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి...**

తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సోమవారం పలు కుటుంబాలను పరామర్శించారు,ఈ పరామర్శ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బిఆరచవతీతీచస్ పార్టీ మండల నాయకులు, మరియు మరి కొంతమంది యువజన నాయకులు ఉన్నారు.

కోపెల చెన్నయ్య కు ఘన నివాళులు :

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిఆరచవతీతీచస్ పార్టీ సానుభూతిపరులు కోపెల చెన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సోమవారం ఆయన దశదిన కార్యక్రమం అన్నారుగూడెం నందు వారి గృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ పీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చెన్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ



సంతాప సానుభూతి తెలియజేశారు.

**మానుకొండ సీతారావమ్మకు శ్రద్ధాంజలి -**

ఏన్కూరు మండలం గార్లవడ్డు గ్రామానికి చెందిన మానుకొండ సీతారావమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం జరిగిన ఆమె దశదిన కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆరచవతీతీచస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, గోపాలపేట బిఆరచవతీతీచస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు,నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం బిఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగయ్య,లక్ష్మణ్, నరేష్ తదితరులు ఉన్నారు.

# ఉన్నం అచ్చమ్మ కు నివాళులు అర్పించిన ప్రజా వేదిక న్యూస్ ఎడిటర్..





**నేలకొండపల్లి జనవరి 19 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో బిఆరచవతీతీచస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మాతృమూర్తి ఉన్నం అచ్చుమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో రోడ్డెక్కిన రైతులు

హైదరాబాద్: హిమాచల్ ప్ర?దేశ్‌లో రైతులు– ఆపిల్, పండ్ల? తోటల పెంపకందారులు రోడ్డెక్కారు. సుప్రీంకోర్టు సూచించిన విధంగా భూ పాల?సీని త?క్ష?ణ?మే అమ?లు చేయాల?ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం వైపు భారీ నిరసన చేప?ట్టారు. హిమాచల్ ప్రదేశ్ కిసాన్ సభ, హిమాచల్ ప్రదేశ్ ఆపిల్ పెంపకందారుల సంఘం, అనేక ఇతర రైతులు, పండ్ల పెంపకందారుల సంస్థలు సంయుక్తంగా చేప?ట్టిన నిర?స?న ప్ర?ద?ర్శ?న?లో.. వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు, పండ్ల తోటల పెంపకందారులు పాల్గొన్నారు. త?మ? డిమాండ్లను నెరవేర్చకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

చాలా కాలంగా రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ–అటవీ శాఖలు హైకోర్టు ఆదేశాలను ఉటంకిస్తూ పేద, సన్నకారు రైతులను ఖాళీ చేయించడంతో పాటు ఆపిల్ తోటలను నరికివేయడం వంటివి చేస్తున్నాయ?ని మండిప?డ్డారు. హైకోర్టు నిర్ణ?యాన్ని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు స్ప?ష్ట?మైన ఆదేశాలు జారీ చేసింద?ని, కానీ రాష్ట్ర ప్ర?భుత్వం ఉన్న?త న్యాయ?స్థానాల ఆదేశాల?ను అమ?లు చేయ?కుండా జాప్యం చేస్తోంద?ని మండిప?డ్డారు. ఫ్రీ ట్రేడ్ పేరుతో విదేశీ ఆపిల్



దిగుమతులపై తక్కువ సుంకాలు విధిస్తున్నార?ని, స్వ?దేశీ పండ్ల? ఉత్ప?త్తుల ర?క్ష?ణ కేంద్ర?, రాష్ట్ర ప్ర?భుత్వాలు సరైన విధానాలు పాటించాలని కోరారు.